సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం । 7 । సెప్టెంబర్ । 2023



గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా

కృష్ణాష్టమి వేడుకలు ఉమ్మడి జిల్లాలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. 8లో



పురాతన నాణేలు లభ్యం

దెందులూరు మండలంలోని అలుగులగూడెంలో కూలీలకు 12 పురాతన నాణేలు కనిపించాయి. ఇవి ఏ కాలం నాటివో తెలియలేదు. 8లో



హత్య కేసులో అరెస్ట్

ఏలూరులో యువకుడి హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి జరిగిన యువకుడి హత్య ఘటనలో ఈ అరెస్టు జరిగినట్లు చెప్పారు. 8లో

న్యూస్‌రీల్

ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల వర్షం



తాడేపల్లిగూడెంలో బుధవారం సాయంత్రం వర్షంలో విద్యార్థుల ఆటలు

తాడేపల్లిగూడెం రూరల్: అల్పపీడన ద్రోణి ప్రభావంతో తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ మండలంలో బుధవారం సాయంత్రం ఒక మోస్తారు వర్షం కురిసింది. పట్టణంలో ఉదయం నుంచి వాతావరణం మబ్బుగా ఉంది. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వాతావరణం మారి వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులపైకి వర్షపు నీరు చేరింది. డ్రెయిన్లు ఉధృతంగా ప్రవహించాయి.

ఏజెన్సీలో భారీ వర్షం

బుట్టాయగూడెం : బుధవారం మధ్యాహ్నం ఏజెన్సీలో భారీ వర్షం కురిసింది. బుట్టాయగూడెం- జీలుగుమిల్లి మండలాల్లో ఈదురుగాలులతో పాటు వర్షం కురిసింది. వర్షానికి పిల్ల కాల్వలు పొంగిపొర్లాయి. జల్లేరు జలాశయంలోకి వరదనీరు వచ్చి చేరింది.

8 నుంచి మండల స్థాయిలో గ్రీవెన్స్ డే

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ డే జరపనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంకు అదనంగా మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్రవారంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8న శుక్రవారం ఉదయం 10:30 గంటలకు యలమంచిలి మండలం నుంచి ప్రారంభిస్తారన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రతివారం ఒక మండలంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తారన్నారు. మండలాల వారీగా సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభమై నవంబర్ 15 వరకు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మండల స్థాయి గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఆ విషయాన్ని మనసులో ఉంచుకోవద్దు

అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం: యువగళం పాదయాత్రలో లోకేష్ ఆక్వా రంగం గురించి అవగాహన లేమితో మాట్లాడిన సందర్భంలో ఒక సామాజికవర్గానికి సంబంధించిన సామెత ప్రస్తావన వచ్చిందని, ఈ విషయాన్ని ఆ సామాజిక వర్గం మనసులో ఉంచుకోవద్దని అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం కోరారు. సామాజిక వర్గాలను గౌరవిస్తూ ఆయా వర్గాలకు పెద్దపీట వేసే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సామాజిక వర్గాలకు ఇబ్బంది కలిగించే పదాలను రాజకీయ ప్రసంగాల సందర్భంలో కాని, టీవీ, సినిమాలలో కాని ప్రస్తావించకూడదని జీఓ కూడా చేశారన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న సీఎం బాటలోనే అన్ని సామాజికవర్గాలు కలిసి పనిచేస్తాయని, ఒకరినొకరు కించపర్చుకొనే పరిస్థితి లేదన్నారు. తాను వాడిన పదాన్ని అన్వయించుకొని ఎవరూ ఇబ్బంది పడవద్దని అన్నారు.

నేడు ఎస్సై సెలెక్షన్స్ రద్దు

ఏలూరు టౌన్: ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేపడుతోన్న ఎస్సై సెలెక్షన్స్ వర్షం కారణంగా వాయిదా వేసినట్లు ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ నెల 7న చేపట్టాల్సిన దేహదారుఢ్య పరీక్షలు రద్దు చేశామని, ఈ పరీక్షలు 14న నిర్వహిస్తామన్నారు. ఈ నెల 8న జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని డీఐజీ స్పష్టం చేశారు.

9న జాతీయ లోక్‌అదాలత్

చింతలపూడి: జాతీయ లోక్‌అదాలత్‌ను ఈనెల 9న నిర్వహించనున్నామని, జయప్రదం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోర్టు వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్‌లను వినియోగించుకోవాలని సూచించారు. జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, బీఎస్ఎన్ఎల్ రికవరీ కేసులు, కుటుంబ తగాదా కేసులు, మనోవర్తి కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. లిక్కర్ కేసుల్లో 10 లీటర్లలోపు ఉన్నవి అపరాధ రుసుం చెల్లించి రాజీ చేసుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా మాధ్యమాల్లో ప్రచారం చేయాలని కోరారు.

పచ్చరౌడీల విధ్వంసం

- ఇళ్లలోకి చొరబడి మరీ దాడులు
- భీమవరంలో గందరగోళం సృష్టించిన లోకేశ్ యువగళం వలంటీర్ల బృందం
- అడుగడుగునా కవ్వింపు చర్యలు, దాడులు
- అడ్డుకుంటున్న పోలీసులపై కర్రలు, రాళ్లతో దాడి
- లోకేశ్‌ను చూడటానికి వచ్చిన వారిపైనా దాడులు



భీమవరంలో కర్రలతో విధ్వంసం సృష్టిస్తున్న యువగళం వలంటీర్లు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: పేదలకు పెత్తందారుల మధ్య జరిగే యుద్ధం పోస్టర్‌ను చూసి టీడీపీ పచ్చరౌడీలు ఉన్మాదుల్లా రెచ్చిపోయారు. భీమవరం ఇందిరమ్మ కాలనీ వాసుల ఇళ్లపై ఉన్న వైఎస్సార్‌సీపీ జెండాలను చూసి దాడులకు తెగబడ్డారు. అడుగడుగునా కవ్వింపు చర్యలకు పాల్పడుతుంటే పోలీసులు నిలువరించే ప్రయత్నం చేసినా వారిని తోసుకుంటూ పచ్చరౌడీలు ప్రశాంత భీమవరంలో విధ్వంసం సృష్టించారు. భీమవరం ప్రశాంతతకు మారుపేరు. పార్టీలకు అతీతంగా ఇక్కడ రాజకీయ నేతలు ఉంటారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు. గత నాలుగు దశాబ్దాలుగా భీమవరం రాజకీయ చరిత్రలో దాడులనేవి లేవు. పచ్చరౌడీల విధ్వంసాన్ని చూసి భీమవరం ప్రజలు నిశ్చేష్టులయ్యారు.

ఉన్మాదుల్లా రెచ్చిపోయిన టీడీపీ వలంటీర్లు

ప్రశాంత భీమవరంలో యువగళం పాదయాత్ర పేరుతో టీడీపీ శ్రేణులు లోకేశ్ సాక్షిగా ప్రజలపై దాడులకు దిగారు. ఎప్పుడో ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అనే పోస్టర్‌పై రాళ్లు, మందు సీసాలు విసరడంతో మొదలైన పచ్చరౌడీల విధ్వంసం భీమవరం శివారు ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీ వరకు కొనసాగింది. ప్రజలు భీతిల్లే రీతిలో పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో పాటు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసభ్యపదజాలంతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులను దూషిస్తూ భీమవరంలో వీరంగం ఆడారు. చివరకు భీమవరం శివారులోని ఇందిరమ్మ కాలనీ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాలను చూసి యువగళం వలంటీర్లు ఉన్మాదుల్లా రెచ్చిపోయారు. చింతమనేని ప్రభాకర్, కోళ్ల నాగేశ్వరరావు సమక్షంలో లోకేశ్ చూస్తుండగా కర్రలు, రాళ్ళతో ఇళ్ల పైకి దూసుకెళ్ళి దొరికినవారిని దొరికినట్లు కర్రలతో బాదారు. నిలువరించడానికి వచ్చిన కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రమేష్‌తో పాటు మరో ఏఎస్సై వెంకన్నబాబు పై కర్రలతో కొట్టి రాళ్లు విసరడంతో ముగ్గురు కానిస్టేబుళ్లు గాయాలపాలయ్యారు. అక్కడ అడ్డుకోవడానికి యత్నించిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు పది మందిపై దాడికి దిగడంతో వారు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు బాధితులు, పోలీసులను పరామర్శించారు.

భీమవరంలో టీడీపీ నేతల హంగామా

దాడులతో భీమవరంలో తీవ్ర ఉద్రిక్తత సృష్టించిన యువగళం వలంటీర్లను పోలీసులు మంగళవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. దీంతో బుధవారం ఉదయం నుంచి టీడీపీ శ్రేణులు నానా హంగామా చేసి హైడ్రామా సృష్టించి అడుగడుగునా పోలీసు విధులకు తీవ్ర ఆటంకం కలిగించారు. 44 మందిని అరెస్టు చేసి భీమవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. వెంటనే టీడీపీ నాయకులు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని హడావుడి చేస్తుండడంతో వారిని కాళ్ల మండలంలోని సీసలి గ్రామంలోని రొయ్యల ఫ్యాక్టరీకి తరలించారు. అక్కడ కూడా టీడీపీ కార్యకర్తలను తీసుకుని వచ్చి అడ్డగోలుగా పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటంతో పరిస్థితి అదుపు తప్పుతుందని ముందస్తుగా ఆకివీడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడికి కూడా అందరూ చేరడంతో బుధవారం సాయంత్రం 44 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు.

పాదయాత్రతో ప్రయాణికులకు ఇబ్బందులు

భీమవరం అర్బన్: మండలంలోని బేతపూడి నుంచి వెంప వరకు బుధవారం లోకేశ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

57 మందిపై కేసు నమోదు

సాక్షిప్రతినిధి, ఏలూరు: యువగళం పాదయాత్రలో రెచ్చిపోయిన 44 మందిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. పచ్చమూకల విధ్వంసంలో తాడేపల్లిగూడెం ఏఎస్సై వెంకన్న, భీమవరం వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, టూటౌన్ కానిస్టేబుల్ రమేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. భీమవరం ఇందిరమ్మ కాలనీ, బ్రిడ్జి పేటకు చెందిన డి.బెంజమన్, ఎం.మహేష్, జి.వెంకటేశ్వరమ్మ, జి.వెంకటేశ్వరరావు, టి.రమేష్, కె.సత్యనారాయణ, ఎం.మణికంఠ, కె.ప్రకాష్, వై.రంగ, డి.ఎలీషా, టి.రవి, బి సునీల్, జి.చిట్టిలు గాయపడ్డారు.

13 మంది నేతలపై కేసు నమోదు

మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, టీడీపీ నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, మద్దుల రాము, కవురు పృథ్వీ శంకర్, ధర్మేంద్ర, చిలుకూరి రామకృష్ణచౌదరి, కడిమి సూర్యనారాయణ, వీరవల్లి చంద్రశేఖర్, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, కల్లేపల్లి శ్రీను, కడలి వాసు, కవురు భాస్కరరావుపై నాన్ బెయిల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

నిడమర్రు ఘటనలో నిందితుల అరెస్టు

నిడమర్రు: నిడమర్రు మండలం మందలపర్రులో లోకేశ్ పాదయాత్ర సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలపై రాళ్లు విసిరి, పార్టీ నాయకులు, ప్రజలపై దాడికి పాల్పడిన ఏడుగురిని అరెస్టుచేసి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు నిడమర్రు సీఐ ఎంవీ సుభాష్ తెలిపారు. 3వ నిందితుడైన తిరుపతికి చెందిన రవినాయుడు పరారీలో ఉన్నాడని, అతనికోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. అరెస్టయిన వారిలో గణపవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కూనసాని నాగేశ్వరరావు, నిడమర్రు గ్రామానికి చెందిన పతివాడ వీరవెంకట సాయికృష్ణ, అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కూరపాటి రంగప్రవీణ్, అనంతపురం జిల్లా పెద్దవడ్డుగూరుకు చెందిన ఎద్దుట్ల త్రివిక్రమరెడ్డి, సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన మండల యశ్వంత్, పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, చిత్తూరు జిల్లా వెంకటగిరి కోటకు చెందిన వులుకూరివారి గజేంద్ర ఉన్నారని సీఐ తెలిపారు.

యువగళం టీమ్ అరెస్ట్

భీమవరం ఇందిరమ్మ కాలనీలో ఇళ్లలోకి చొరబడి దాడులు చేసిన ఘటనలో 44 మంది యువగళం వలంటీర్లను నిడమర్రు, భీమవరం పోలీస్‌స్టేషన్లలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. మందపాటి సిద్ధార్థ రెడ్డి (అన్నమయ్య జిల్లా), బొగ్గుల ప్రవీణ (కర్నూలు), కట్టా లోకేష్ (అనంతపురం), జాస్తి హేమంత్ (సత్యసాయి జిల్లా), కె.అనిల్‌కుమార్ (కర్నూలు), గార్ల పూర్ణ (చిత్తూరు), షేక్ అబ్దుల్ గఫూర్ (పల్నాడు), దారావత్తు రామ్‌నాయక్ (ఎన్‌టీఆర్ జిల్లా), వేమూరి మదన్ (గుంటూరు), నల్లపాటి రామారావు (పల్నాడు జిల్లా), మాదల వెంకటేశ్వర్లు (ప్రకాశం), గౌస్ పాషా (అనంతపురం), దానేటి రాజశేఖర్ (శ్రీకాకుళం), డి.పెంచలయ్య (అన్నమయ్య జిల్లా), పైడి నరేష్ (శ్రీకాకుళం), యండు భీష్మ (శ్రీకాకుళం), వేలూరి కృష్ణమూర్తి (సత్యసాయి జిల్లా), గుడిపాటి విజయ్ (అనంతపురం), గణపత్తి ఆదినారాయణ (అనంతపురం), గాడిపర్తి ప్రశాంత్(పల్నాడు), తుమ్మల ఓబులేసు(కడప), చీరాల సునీల్(అనంతపురం), ఎం.నవీన్‌కుమార్ (అనంతపురం), డి.ఉపేంద్ర (అనంతపురం), అన్నాబత్తుల దిలీప్ (గుంటూరు), సమకం మాణిక్యాలరావు (భీమవరం), చినతాడు లవకుమార్ (శ్రీకాకుళం), చల్లా రాకేష్ (అనంతపురం), గోగినేని బ్రహ్మయ్య (ప్రకాశం), బొజ్జ సాయిప్రసాద్ రెడ్డి(కడప), ఐనంపూడి బుచ్చియ్యచౌదరి(గుంటూరు), కొమ్మాడి నర్సింహరెడ్డి (కడప), ఆర్.మహేష్(అన్నమయ్య), పూడి అశోక్ (శ్రీకాకుళం), పునసా హరిప్రసాద్ (అన్నమయ్య జిల్లా), లీలా వెంకట కిరణ్ (గుంటూరు), బి.అనిల్ (అనంతపురం), జి.షేక్షావలీ (అనంతపురం), ఎస్.నాగసాయి (విజయవాడ)ల్ని భీమవరం పోలీసులు అరెస్టు చేశారు.

హాస్టల్ విద్యార్థులకు రుచికరమైన ఆహారం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



అత్తిలిలో వసతి గృహ విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: సంక్షేమ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. అత్తిలి రామన్నపేటలో ఆధునీకీకరించిన బీసీ బాలుర వసతి గృహాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ గతంలో ఇక్కడ బీసీ బాలుర వసతి గృహం ఉండేదని, ఆ తరువాత ఈ వసతి గృహాన్ని రేలంగిలో కలపారన్నారు. మండల కేంద్రమైన అత్తిలిలో తిరిగి వసతి గృహం కోసం ప్రతిపాదనలు పంపగా వెంటనే ఆమోదం తెలిపారని చెప్పారు. ప్రస్తుతం ఈ వసతి గృహంలో 40 మంది విద్యార్థులు ఉన్నారని, 100 మంది వరకు హాస్టల్‌లో ఉండేందుకు వసతి సదుపాయం ఉందన్నారు. వసతి గృహాల నిర్వహణపై తరచు తనిఖీ చేస్తానని, మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్థాలు అందించాలని వసతిగృహ అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ గంటావిజేత నాగరాజు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఎంపీటీసీ రంభ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల సత్యనారాయణ, కాసగాని అబ్బులు, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియులకు టీడీపీ చేసింది శూన్యం

క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు



కాళ్ల : గత టీడీపీ పాలనలో క్షత్రియ వర్గానికి చేసిందేమీ లేదని, ఇప్పుడు క్షత్రియులకు అన్యాయం జరిగినట్టు లోకేశ్ అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మీ పరిపాలనలో క్షత్రియులకు సరైన గుర్తింపు ఇవ్వకపోగా ముఖ్యమంత్రి జగన్ పాలనలో క్షత్రియులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పెద్దపేట వేస్తుంటే లేనిపోని ఆరోపణలు చేస్తావా? అని లోకేశ్‌పై ధ్వజమెత్తారు. కనీసం టీడీపీ పాలనలో క్షత్రియులకు ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మంత్రి, చీఫ్ విప్ లాంటి ఉన్నతమైన పదవులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఇచ్చి క్షత్రియులను గౌరవించారని చెప్పారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా తన తండ్రి పాతపాటి సర్రాజుకు, అనంతరం తనకు ఇచ్చి క్షత్రియ వర్గానికి ప్రత్యేక స్థానం ఇచ్చారని తెలిపారు. పార్టీ కోసం నిత్యం శ్రమించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన గాదిరాజు వెంకట సుబ్బరాజుకు టీటీడీ బోర్డు మెంబర్‌గా ప్రత్యేక స్థానం ఇచ్చారన్నారు. టీడీపీ పాలనలోనే క్షత్రియులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. తెలుగుదేశం పరిపాలనలో పేదలకు ఏం చేశారని లోకేశ్‌ను ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత రాజశేఖర రెడ్డి హయాంలో తన తండ్రి సర్రాజు ఆధ్వర్యంలో ఆకివీడు మండలం తాళ్లకోడు గ్రామంలో స్థలాన్ని కొనుగోలు చేశారని, టీడీపీ పాలనలో పేదలకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. లోకేష్ యువగళం పాదయాత్ర పేరు చెప్పి ప్రశాంతమైన భీమవరం ప్రాంతంలో అల్లర్లు సృష్టించడం తగునా? అని ప్రశ్నించారు. అల్లర్లు సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

చంద్రబాబు, లోకేశ్‌కు జైలు ఖాయం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం అర్బన్ : అవినీతి కేసుల్లో చంద్రబాబు, లోకేశ్‌లు జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. వీరికి ఐటీ నోటీసులపై దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ స్పందించాలని మంత్రి కొట్టు వ్యాఖ్యానించారు. చంద్రబాబు పీఏ ఇంట్లో దొరికిన అవినీతి డాక్యుమెంట్లకు సంబంధించి చంద్రబాబుకు అందిన అవినీతి సొమ్ము రూ.118 కోట్లకు సంబంధించి ఐటీ శాఖ షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. అందులో లోకేశ్ పేరు కూడా ఉందని.. ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. చంద్రబాబు అవినీతికి ఇది శాంపిల్ మాత్రమేనని ఇంకా చాలా ఉందని చెప్పారు. స్కిల్ డవలప్‌మెంట్ పేరుతో సీమన్స్ కంపెనీ పేరు చెప్పి రూ.300 కోట్లు మళ్లించారని, టిడ్కో గృహాల నిర్మాణంలో చదరపు అడుగుకు నిర్మాణ ఖర్చు భారీగా పెంచి దోచేయడం, అమరావతి రాజధాని భూముల ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇలా అనేక కుంభకోణాలు బయటపడుతున్నాయన్నారు. ముడుపులు తీసుకొని పోలవరం పనులను నామినేషన్ పద్ధతిలో ఇచ్చారని, ఉచిత ఇసుక పేరుతో లక్షల కోట్లు దోపిడి చేశారన్నారు. సింగపూర్ పార్టనర్ ద్వారా సింగపూర్‌కు అవినీతి సొమ్మును తరలించారని ఆరోపించారు. ఇప్పటికే ఈశ్వరన్ జైలుకు వెళ్ళాడని.. త్వరలోనే చంద్రబాబు జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. చంద్రబాబు, లోకేష్ ఇద్దరికీ జైలు జీవితం తప్పదన్నారు. అధర్మం పక్షాన్న ఉన్న చంద్రబాబుకు ధర్మం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలలో సంతోషం నింపాడన్నారు.

బాధ్యతగా రీ వెరిఫికేషన్

కలెక్టర్ పి.ప్రశాంతి



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్) : స్పెషల్ సమ్మరీ రివిజన్ – 2024లో భాగంగా చేపడుతున్న ఓట్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను బాధ్యతాయుతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ పి.ప్రశాంతి రీ వెరిఫికేషన్ ప్రక్రియపై ఈఆర్వోలు, ఎఈఆర్వోలు, ఎన్నికల సిబ్బందితో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జనవరి 6, 2022 నుంచి ఆగస్టు 9, 2023 వరకు వచ్చిన తొలగింపులు మరోసారి తిరిగి పరిశీలించాలన్నారు. బీఎల్ఓలు 100 శాతం తిరిగి పరిశీలన చేయాలన్నారు. ఈఆర్ఓలు 1,000 క్లెయిమ్స్ పరిశీలన చేయాలని, ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని ప్రత్యేక అధికారులు 500 క్లైంలు రీవెరిఫికేషన్ చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతి నియోజకవర్గానికి 100 క్లైంలు పరిశీలన చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నెల 7 నాటికి రీ వెరిఫికేషన్ పూర్తి చేస్తామన్నారు .అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు తొలగించరాదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రీవెరిఫికేషన్ ప్రక్రియను చేపడతామన్నారు. రీ వెరిఫికేషన్ ప్రక్రియను ఈఆర్వోలు ఏఈఆర్వోలు, బీఎల్ఓల ద్వారా మానిటర్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా జిల్లాలో ప్రతి నియోజకవర్గం , ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా రీవెరిఫికేషన్ చేపడుతున్నామన్నారు. ఆగస్టులో ఇంటింటి సర్వే పూర్తి చేసుకున్నామని, కొత్తగా ఎవరికైతే 18 సంవత్సరాలు నిండాయో వారికి మొదటిసారి ఓటు హక్కు కల్పించడం, అర్హత ఉన్నా ఓటర్ నమోదు కాకపోయి ఉంటే వాళ్లందరినీ గుర్తించి బీఎల్వోలు ఇంటింటికి తిరిగి ఈ ప్రక్రియ గురించి వివరంగా తెలియజేయాలన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి మొత్తం ఓటర్ జాబితాను మరోసారి పరిశీలన చేసి క్లెయిమ్స్ తీసుకున్నారని, వాటిని పరిశీలన చేసి ఈఆర్వోలు వారి లాగిన్ల నుంచి పరిశీలన చేసి అప్రూవల్ చేసి వెంటనే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జగనన్న ఆరోగ్య సురక్ష

భీమవరం (ప్రకాశంచౌక్): త్వరలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అందుబాటులోని తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయం నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సంయుక్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విధివిధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూనం మాలకొండయ్య మాట్లాడుతూ పౌరులలో ఆరోగ్య అవగాహన కల్పించడం, వారి ఆరోగ్య అవసరాలను ప్రచార పద్ధతిలో పరిష్కరించడం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. పౌరుల ఆరోగ్య అవసరాలను గుర్తించడానికి డోర్ టు డోర్ ప్రచారం , సంప్రదింపులు, చికిత్స, రిఫరల్ కోసం ఆరోగ్య శిబిరం ఏర్పాటు ఉంటాయన్నారు. వాలంటీర్లు తమ క్లస్టర్‌లోని ఇంటింటికి వెళ్లి జేఏఎస్ కార్యక్రమం, ఏఎన్ఎం సందర్శన షెడ్యూల్‌పై అవగాహన కల్పించాలన్నారు.

సాగులో డ్రోన్ల సాయం



డ్రోన్ల ద్వారా పురుగుమందులు పిచికారీ చేస్తున్న దృశ్యం

- మొదటి విడతలో 20 డ్రోన్ల పంపిణీకి చర్యలు
- ఇప్పటికే 15 మందికి శిక్షణ పూర్తి

ఏలూరు(మెట్రో): ఆధునిక సాంకేతికత సాయంతో సాగును సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రైతుల వ్యవసాయ పనులకు డ్రోన్‌లు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా అన్నదాతకు ఇప్పటికే అత్యాధునిక పరికరాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం డ్రోన్ల సాయంతో వ్యవసాయాన్ని సులభం చేసేందుకు తన వంతు కృషి చేస్తోంది. రైతులకు ఇప్పటికే ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీపై అందిస్తుంది. ప్రభుత్వం తాజాగా డ్రోన్లను సైతం పంపిణీ చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత 2023–24 సంవత్సరంలో 20 డ్రోన్లను రైతన్నలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది.

పురుగుమందుల పిచికారీ సులభతరం

డ్రోన్ల సాయంతో ఏ కాలంలో అయినా అన్ని పంటలకు పురుగుమందులు పిచికారీ చేసుకోవచ్చు. అదేవిధంగా యూరియా, డీఏపీ, పొటాష్ వంటి ఎరువులు చల్లుకోవచ్చు. తక్కువ ఖర్చుతోనే సాగులో ఎరువులు, పురుగుమందులు వినియోగం సులభతరం చేయవచ్చు. జిల్లా వ్యాప్తంగా అధికంగా పండించే వరి పంటతో పాటుగా వాణిజ్య పంటలకు సైతం ఈ డ్రోన్‌ల ద్వారా మందులు పిచికారీ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పురుగుమందులు సులభంగా పిచికారీ చేయవచ్చు. స్ప్రేయర్ల ద్వారా క్రిమిసంహారకాలు చల్లడం వల్ల, సంబంధిత విషపదార్థాలు స్ప్రేయర్ ఉపయోగించిన వ్యక్తిపై పడే అవకాశం ఉంటుంది. డ్రోన్‌ల సహాయంతో అలాంటి ప్రమాదం లేకుండా పంటలకు మందులు చల్లవచ్చు.

డ్రోన్ శిక్షణకు పాస్‌పోర్టు తప్పనిసరి

మొదటి విడతగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2023–24 సంవత్సరంలో 20 డ్రోన్లు అందించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. 32 గ్రూపులను సైతం ఎంపిక చేశారు. డ్రోన్లు నడిపేందుకు పైలెట్ శిక్షణ ఇప్పించేందుకు 23 మంది రైతులను, 9 మంది గ్రామీణ నిరుద్యోగ యువతను గుర్తించారు. వీరిలో 25 మందిని డ్రోన్ పైలెట్ శిక్షణకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. 15 మందికి ఇప్పటికే డ్రోన్ శిక్షణ పూర్తిచేశారు. గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీలో డ్రోన్లు నడిపేందుకు పూర్తి శిక్షణ అందించారు. డ్రోన్ పైలెట్‌గా 10వ తరగతి, ఇంటర్, బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసిన రైతులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రోన్ ఆకాశంలో ఎగిరే నేపథ్యంలో తప్పనిసరిగా డీజీసీఏ అనుమతి కావాల్సిన ఉన్న నేపథ్యంలో డ్రోన్ శిక్షణకు పాస్‌పోర్టు నిబంధన తప్పనిసరి చేశారు. ఆసక్తి కలిగిన రైతులను పాస్‌పోర్టుకు సైతం అప్లయ్ చేయించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు.

తక్కువ ఖర్చుతో మందుల పిచికారీ



డ్రోన్ల సాయంతో తక్కువ ఖర్చుతో మందుల పిచికారీ చేసుకోవచ్చు. అదేవిధంగా వ్యవసాయ ఖర్చులు సైతం డ్రోన్‌ల ఉపయోగంతో తగ్గించుకునే అవకాశం ఏర్పడుతోంది. రైతులకు డ్రోన్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు డ్రోన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఆసక్తిగల రైతులకు పాస్‌పోర్ట్‌కు సైతం దరఖాస్తు చేయిస్తున్నాము. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సాగును మరింత సులభం చేసుకునే అవకాశం ఏర్పడుతోంది.

– వై.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా



ద్వారకాతిరుమల: వేంపాడులో ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువకులు



ఉంగుటూరు: కైకరంలో చిన్నారులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఉమ్మడి జిల్లాలో పలు చోట్ల భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కృష్ణుడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకోగా, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్



గణపవరం: చానమిల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఉట్టి కొడుతున్న ఓ విద్యార్థి



పెంటపాడు: అలంపురంలో కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు



పెంటపాడు: కె.పెంటపాడులో గోపాలుడికి పూజలు



తాడేపల్లిగూడెం రూరల్: బంగారుగూడెంలో అన్నదానం



ఉండి: ఉండిలో కృష్ణాష్టమి వేడుకల్లో కోలాట భజన దృశ్యం

క్లుప్తంగా

గుంటూరు ఆసుపత్రికి వెళ్లి పింఛన్‌ల అందజేత



గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కృప

నూజివీడు: మండలంలోని సుంకొల్లుకు చెందిన వలంటీర్ బేబీ కృప 80 కిమీ దూరం ప్రయాణించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పింఛన్‌ను అందజేసింది. సుంకొల్లుకు చెందిన పెండెం వెంకటరత్నం, పెండెం పంగిడమ్మలు భార్యాభర్తలు. వృద్ధుడైన వెంకటరత్నం అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అక్కడే భర్త వద్ద అతని భార్య పంగిడమ్మ ఉంటోంది. వెంకటరత్నంకు వృద్ధాప్య పింఛను, పంగిడమ్మకు వికలాంగ పింఛను వస్తుండటంతో విధి నిర్వహణలో భాగంగా వలంటీర్ బుధవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారికి పింఛన్‌లను అందజేసింది. వలంటీర్ కృపను ఎంపీడీవో పీఏ విజయ్‌కుమార్, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, సర్పంచ్ డీ నాగమల్లేశ్వరరావు తదితరులు అభినందించారు.

ముమ్మరంగా మిర్చి నాట్లు



మిర్చి మొక్కలకు మందు పిచికారీ చేస్తున్న రైతు

కుక్కునూరు: మండలంలో మిర్చి నాట్లు జోరందుకున్నాయి. గత రెండేళ్లుగా మిర్చి పంటకు మంచి మద్దతు ధర లభిస్తుండడంతో మండలంలో మిర్చి సాగు పెరిగింది. జూలైలో పోసిన మిరపనార్లు ఏతకు రావడంతో మండల రైతులు మిర్చి నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మరికొందరు నాటిన మొక్కలకు మందులు పిచికారీ చేస్తూ వాటిని సంరక్షించే పనిలో పడ్డారు. మండల వ్యాప్తంగా పది వేల ఎకరాల్లో మిర్చి సాగు జరుగుతోంది. మరోవైపు మిర్చి నాట్లతో కూలీలకు డిమాండ్ పెరిగింది. నాట్లు, నీరందించే పనులకు కూలీలు అవసరం కావడంతో కూలీలు కూడా చేతినిండా పని దొరుకుతోంది.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మునునూరు: ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఎం.కుటుంబరావు చెప్పారు. బలివేలోని తమ్మిలేరు నుంచి బుధవారం రాత్రి అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేసి, తరలిస్తున్న బలివేకు చెందిన నాగుల చెన్నయ్య, బొర్రా రవి సతీష్‌లను ట్రాక్టర్లతో సహా అదుపులోకి తీసుకుని మునునూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి, వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'బాబూ నీవు రావొద్దు.. మా భవిష్యత్ నాశనం చేయొద్దు'

తణుకు టౌన్: యువగళం పేరుతో యువతను రెచ్చగొట్టి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, పోలీసులే లక్ష్యంగా టీడీపీ లోకేష్ పాదయాత్ర జరుగుతోందని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. బుధవారం తణుకులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ యాత్రల పేరుతో యువతను రెచ్చగొట్టి దాడులకు ఉసిగొల్పుతున్నారన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు 'చంద్రబాబూ.. నువ్వు రావొద్దు, మా భవిష్యత్‌ను పాడు చేయొద్దు' అని నినదిస్తున్నారని చెప్పారు. యువతను రెచ్చగొట్టేలా చేస్తున్న యువగళం పాదయాత్రను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లోకేష్ ఏ నియోజకవర్గానికి వెళితే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేను నోటికొచ్చినట్లు విమర్శించడం మానుకోవాలని చెప్పారు. అమరావతి పేరుతో రూ.వేల కోట్లు దోచుకుని, మరలా అధికారం వస్తే ఇంకా దోచుకునేందుకే తండ్రీ, కొడుకులు యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. లోకేష్ ప్రత్యక్ష ఎన్నికల్లో వార్డు సభ్యునిగా కూడా గెలవలేని వ్యక్తి అని, అటువంటి నాయకుడు తండ్రి అవినీతి ప్రోద్బలంతో మంత్రిగా చేశారని చెప్పారు. ఐటీ శాఖ పంపిన రూ.118 కోట్ల అవినీతికి సంబంధించి నోటీసులు పంపిస్తే చంద్రబాబు, లోకేష్‌లు ఇప్పటివరకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఎల్లో మీడియా కూడా ఎందుకు వార్తలు రాయడం లేదన్నారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు టీ శివ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారిపల్లి రామారావు, బిరద సందీప్, బీర సునీల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

వివాహితపై ఆర్ఎస్సై లైంగిక దాడి

పెనమలూరు: ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి వివాహితపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన ఆర్ఎస్సైపై బుధవారం కేసు నమోదైంది. కృష్ణా జిల్లా పెనమలూరు సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా మండవల్లి మండలం భైరవపట్నంకు చెందిన మహిళ 2014లో అదే ప్రాంతానికి చెందిన కె.వినోద్‌కుమార్‌ను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు. కాగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన ఏపీఎస్‌పీ 3వ బెటాలియన్‌లో ఆర్ఎస్ఐగా పనిచేస్తున్న జి.భాను సతీష్ వినోద్‌కుమార్ భార్యకు పరిచయమయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఆమెను ఏడాది క్రితం పెనమలూరు మండలం పోరంకి తీసుకువచ్చి ఓ గదిలో ఉంచి లైంగిక దాడి చేశాడు. ఆ తరువాత కానూరులో కొద్ది రోజులు, యనమలకుదురులో కొద్ది రోజులు ఇంట్లో ఉంచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. భర్తకు విడాకులు ఇస్తే తాను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. కాగా భానుసతీష్ గత నెల 30న మరో మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ ఘటనపై బాధితురాలు మండవల్లి పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేయటంతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి పెనమలూరు పోలీసులకు కేసు బదిలీ చేశారు.

అల్లర్లు సృష్టించేలా టీడీపీ కుట్రలు

ఏలూరు టౌన్: రాష్ట్రంలో అల్లర్లు సృష్టించటం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని, ప్రజలను మభ్యపెట్టాలని టీడీపీ నాయకులు చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్ నీచమైన కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి విమర్శించారు. ఏలూరులో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌ల నక్కజిత్తులను ప్రజలు ఏనాడో గ్రహించారని, మరోసారి 2024లో టీడీపీని ప్రజలు చావుదెబ్బ కొట్టటం ఖాయమన్నారు. లోకేష్ పాదయాత్ర దేనికి చేస్తున్నాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తాను పాదయాత్ర చేస్తున్న ప్రాంతాల్లో పేదలకు–పెత్తందార్లకు మధ్య యుద్ధమంటూ సీఎం జగనన్న పేద వర్గాలకు రక్షణగా నిలుస్తున్న భారీ ఫ్లెక్సీలను చూస్తే లోకేష్‌కు ఎందుకు భయం వేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం జగనన్న ఫ్లెక్సీలు చింపాల్సిన అవసరం లోకేష్, టీడీపీ కార్యకర్తలు ఏముందని నిలదీశారు. పుంగనూరులో తండ్రి చంద్రబాబు ఏకంగా టీడీపీ కార్యకర్తలను ఉసిగొలుపుతూ అరాచకం సృష్టించిన సంగతి జనం మరిచిపోలేదని శ్రీలక్ష్మి తెలిపారు. తాజాగా లోకేష్ పాదయాత్ర చేస్తూ ప్రశాంతంగా ఉండే పశ్చిమగోదావరి జిల్లాలో అరాచకాలు చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా గూండాల్లా వ్యవహరిస్తూ దాడులు చేసింది ఎవరో ప్రజలకు తెలుసున్నారు. చేతుల్లో కర్రలతో రౌడీయిజం చేస్తూ వైఎస్సార్‌సీపీ జెండాలు, ఫ్లెక్సీలను చింపివేసి, దగ్ధం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక, ప్రజలకు ఏమి చేస్తామో చెప్పుకునేందుకు ఒక్క పథకం కూడా లేక కుట్రపూరిత రాజకీయాలకు చంద్రబాబు, లోకేష్ తెరతీస్తున్నారని పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి ఆరోపించారు. పెయిడ్ ఆర్టిస్టులతో సాగుతున్న లోకేష్ పాదయాత్రకు ప్రజల మద్దతు లేదనే విషయాన్ని తెలుసుకుని ఇలాంటి దాడులు, అల్లర్లు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పేదవర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్న సీఎం జగనన్నపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా ఆయన వెంటే ఉన్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి గట్టిగా గుణపాఠం చెబుతారని శ్రీలక్ష్మి హెచ్చరించారు.



పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్

పేకాట స్థావరాలపై దాడి

పెదవేగి: రాయన్నపాలెం, కవ్వగుంట గ్రామాల్లో పేకాట స్థావరాలపై దాడి చేసి 15 మంది జూదరులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.15,760 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.లక్ష్మణ్ చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. రాయన్నపాలెంలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలిసి దాడి చేయగా, ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.7,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కవ్వగుంటలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.8,660 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ఏలూరు టౌన్: ఏలూరులో యువకుడి హత్య కేసులో నిందితుడిని వన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. హత్యకు వినియోగించిన పగిలిన గాజుసీసా, నిందితుడు ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు వన్‌టౌన్ సీఐ ఎస్.రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు వన్‌టౌన్ చిరంజీవి బస్‌షెల్టర్ వద్ద మంగళవారం రాత్రి యువకుడి హత్య జరిగింది. ఏలూరు జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు 15వ డివిజన్ పోణంగి రోడ్డులోని రాణి టిఫెన్ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. ఈ నెల 4వ తేది రాత్రి 9.30 గంటలకు ఏలూరు పోణంగి రోడ్డులోని కర్రి పాయింట్‌వద్ద సిమెంట్ బల్లపై కూర్చొని ఉండగా అదే సమయంలో నడిచి వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను తనకు పరిచయం ఉన్న బలిజి నాని అనే వ్యక్తితో మాట్లాడానని తెలిపాడు. నిందితుడు గోవింద్, బలిజ నాని ఇద్దరు వ్యక్తిగత విషయాలు మాట్లాడుతూ గొడవపడుతుండగా నాని స్నేహితుడైన మృతుడు గోపినాథ్ నిందితుడు గోవింద్ గుండెలపై చెయ్యి వేసి నెట్టాడని, వారిద్దరూ నిందితుడిని తీవ్రంగా కొడుతుండటంతో తన సైకిల్ బుట్టలో ఉన్న బాదం పాలు సీసాను పగులుకొట్టి గోపీనాథ్ ఎడమ చెవి వద్ద, తలపై పొడవటంతో తీవ్ర గాయాలయ్యాయి. రక్త మడుగులో పడి ఉన్న గోపినాథ్‌ను స్నేహితుడు నాని ఏలూరు జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిందితుడు ఇంటికి వెళ్లి గాజు సీసాను కవరులో పెట్టి, రక్తపు మరకలతో ఉన్న బట్టలను అతని ఇంటి వెనుక బాత్‌రూం ప్రహరీగోడ మధ్య దాచి పెట్టాడు. పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు గాలించి బుధవారం పట్టుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో వన్‌టౌన్ ఎస్సై ఎస్.రామకృష్ణ, కానిస్టేబుల్స్ వి.నాగార్జున, సీహెచ్ లక్ష్మీనారాయణలను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఏలూరు కలెక్టర్‌పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశం

పామర్రు: కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ఏలూరు జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌ను ఆదేశించారని సమాచార హక్కు చట్టం కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూలై 19న జరిగిన సమావేశానికి ఏలూరు కలెక్టర్ గైర్హాజరు కావడంపై అదే నెల 22న రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. గతంలో కృష్ణా జిల్లాలో ఉండి ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కైకలూరు, ముదినేపల్లి, నూజివీడు మండలాలల్లోని ప్రజా సమస్యలపై తగిన సమాధానాన్ని జిల్లా పరిషత్ సమావేశంలో చెప్పేవారే లేరన్నారు. సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ హాజరుకాకపోవడంపై మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) అసహనం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశానికి ఉద్దేశపూర్వకంగా హాజరుకాకుండా 78, 79 రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టాన్ని గౌరవించని కలెక్టర్‌పై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుని, కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేలా తగిన ఉత్తర్వులను జారీ చేయాల్సిందిగా రాష్ట్ర లోకాయుక్తకు గతంలో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు.

మద్యం తాగి వాహనం నడిపితే రూ.10 వేలు జరిమానా

ఏలూరు టౌన్: మద్యం తాగి వాహనం నడిపితే రూ.10 వేలు జరిమానా తప్పదని ఏలూరు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి ఆదేశాలతో ఏలూరు ట్రాఫిక్ ఎస్సైలు బి.శ్రీనివాసరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు మంగళవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ చేపట్టగా ఒక మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేశారు. బుధవారం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి అతనికి రూ.10 వేలు జరిమానా విధించారని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 194 కేసులు నమోదు చేయగా, వారి నుంచి రూ.55,269 జరిమానా విధించామని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగించేలా తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న వారిపై 23 కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే న్యాయస్థానంలో భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. మైనర్లకు మోటార్ సైకిల్ ఇవ్వొద్దని తల్లిదండ్రులకు హితవు పలికారు.



నగరంలో వాహన తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్సైలు

చోరీ కేసులో నిందితుడికి 8 నెలల జైలు


ముదినేపల్లి రూరల్: బంగారు నగ చోరీ కేసులో నిందితుడి నేరం రుజువు కావడంతో కోర్టు ఎనిమిది నెలల జైలు శిక్ష విధించింది. ఎస్సై వెంకటకుమార్ కథనం ప్రకారం మండలంలోని పెదపాలపర్రుకు చెందిన సూరపనేని సుజాత గతేడాది ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తుండగా ఒక వ్యక్తి వచ్చి తలుపుకొట్టి సుజాత మెడలోని బంగారు నానుతాడును లాక్కుపోయాడు. స్థానిక పోలీసుస్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా కృష్ణా జిల్లా ఘంటశాల మండలం శ్రీకాకుళానికి చెందిన గరికె సుబ్బరాజును అరెస్టు చేసి నానుతాడును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసు విచారణలో నిందితుడి నేరం రుజువు కావడంతో కైకలూరు మేజిస్ట్రేట్ నిందితుడు సుబ్బరాజుకు 8 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు.

మంచినీరు అనుకుని పురుగుమందు తాగి..

మునునూరు: మంచినీరు అనుకుని పురుగుమందు తాగి, ఆసుపత్రిపాలైన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై ఎం.కుటుంబరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లోపూడికి చెందిన తాళం మద్దిరామయ్య (40) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం పని నుంచి ఇంటికి తిరిగి వచ్చేసరికి భర్త వాంతులు చేసుకోవడాన్ని భార్య గమనించి, ఏమైందని ఆమె ప్రశ్నించగా మంచి నీరనుకుని పురుగుల మందును తాగినట్లు చెప్పాడు. అతనిని హుటాహుటీన నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్సానంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడకు చేరుకునే సరికి పరిస్థితి విషమించడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా, పెద్ద కుమార్తెకు వివాహం చేశాడు. గతంలో ఇతను ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకునిగా పనిచేశాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అలుగులగూడెంలో పురాతన నాణేలు

దెందులూరు: అలుగులగూడెంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం పునాదులు తవ్వుతున్న కూలీలకు 12 పురాతన నాణేలు కనిపించాయి. విషయం తెలుసుకున్న స్థానిక వార్డు సభ్యుడు వైఎస్సార్ సీపీ నేత కాంద్రు ప్రసన్నరాణి, గ్రామస్తులు ఈ నాణేలను పరిశీలించారు. నాణేలకు ఇరువైపులా లిపి స్పష్టంగా లేదు. దీంతో ఇవి ఏ కాలం నాటివోనని చర్చించుకున్నారు. అనంతరం నాణేలను కూలీలు తమ ఇళ్లకు తీసుకువెళ్లారు.



కనిపించిన నాణేలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెనుమంట్ర: గోస్తనీ కాలువలో పడి ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఎస్.ఇల్లిందలపర్రు గ్రామానికి చెందిన కొనకళ్ల బాలాజీ (32) తాపీ పని చేసుకుని జీవిస్తున్నాడు. ఈనెల 4వ తేదీన ఇంటినుంచి వెళ్లి కనిపించలేదు. తండ్రి తాతయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. బుధవారం ఉదయం మాముడూరు లాకుల వద్ద కాలువలో బాలాజీ శవమై కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎస్కే మదీనా బాషా చెప్పారు.



కొనకళ్ల బాలాజీ (ఫైల్)

భర్తతో పాటే తనువు చాలించిన భార్య

పెదపాడు: భర్త చనిపోయిన కొన్ని గంటల్లోనే భార్య తనువు చాలించిన హృదయ విదారక ఘటన ఏలూరు జిల్లా పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కలపర్రుకు చెందిన కోసూరి శ్రీధర్ గోపాల్ (74) కొంతకాలంగా హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో బుధవారం వేకువజామున అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా, అతడి భార్య సువర్చల (68) తీవ్ర ఉద్వేగానికి లోనై అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. దీంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.



కోసూరి గోపాల్ (ఫైల్), సువర్చల (ఫైల్)

మహిళకు వేధింపులు.. దిశ పోలీసులకు ఫిర్యాదు

చింతలపూడి: మహిళను వేధిస్తున్న ముగ్గురు వ్యక్తులపై దిశ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు బుధవారం చెప్పారు. పెదవేగి మండలానికి చెందిన మహిళతో సుబ్రహ్మణ్యానికి గతంలో పరిచయం ఉంది. ఆ సమయంలో ఇద్దరు కలిసి దిగిన ఫొటోలు సుబ్రహ్మమణ్యం వద్ద ఉన్నాయి. ఇటీవల వీరి మధ్య గొడవ జరిగి చింతలపూడి మండలంలోని బంధువు ఇంటికి మహిళ వచ్చింది. మంగళవారం సుబ్రహ్మణ్యం తన స్నేహితులు కిరణ్, నానీలతో కలిసి మరోసారి మహిళను వేధించడంతో దిశ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. సకాలంలో స్పందించిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఇరగవరం: మండలంలోని ఖాళీగా ఉన్నా వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో పి శ్రీనివాస్ తెలిపారు. ఇరగవరం జనరల్ మహిళ-1, కె ఇల్లిందలపర్రు ఎస్సీ జనరల్-1, ఏలేటిపాడు జనరల్ మహిళ-1, ఎస్సీ జనరల్-1, అయితంపూడి బీసీఎ మహిళ-1 మొత్తం 5 వలంటీరు పోస్టులకు ఈ నెల 13వ తేదిన ఇంటర్వ్యూలు నిర్వహించి, 14వ తేదీన ఎంపిక నిర్వహిస్తామన్నారు. దరఖాస్తుదారులు ఈ నెల 5వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. 10వతరగతి లేదా తస్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఆధార్ నెంబర్, విద్యా అర్హతలు, కుల ధ్రువీకరణ పత్రాలు, మొబైల్ నెంబరు, ఆన్‌లైన్‌లో పొందిపరచాలన్నారు.

అలంపురంలో 96 మందికి ఉచిత వైద్యసేవలు

పెంటపాడు: మండలంలోని అలంపురం వెంకటరమణ సేవా ఉచిత చారిటీ ఆసుపత్రిలో బుధవారం పలు విభాగాల్లో వైద్యసేవలు అందించారు. జనరల్ పేషెంట్లు 54 మంది, షుగర్ 22 మంది, ఫిజియోథెరపీ విభాగంలో 21 మంది, మొత్తం 96 మంది సేవలు పొందినట్లు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు కొలనువాడ పెద కృష్ణంరాజు తెలిపారు.

కుల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

తణుకు టౌన్: దోపిడీ లేని, కుల రహిత సమాజం నిర్మాణానికి మార్క్స్, అంబేడ్కర్ వాదులు కలసి పని చేయాలని సామాజిక విశ్లేషకులు డీవీవీఎస్ వర్మ చెప్పారు. బుధవారం తణుకులోని సురాజ్య భవన్‌లో సామాజిక న్యాయపోరాట సమితి, తణుకు స్టడీ సర్కిల్, వివిధ ప్రజా సంఘాలు నీల్ లాల్ మైత్రి అధ్వర్యంలో జరిగిన మార్క్స్ అంబేడ్కర్‌లు మన మార్గదర్శకులు అనే పుస్తకావిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి బొద్దాని గణపతి, సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పేరూరి మురళీ కుమార్ పుస్తక సమీక్ష చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు రమేష్ చంద్రబాబు, హుస్సేన్ అహ్మద్, సామాజిక న్యాయపోరాట సమితి గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి అంబేడ్కర్, వావిలాల సరళాదేవి, నీలం మాల్యాద్రి, మర్రె అబ్రహాం, కె వెంకటేశ్వర్లు, కె. మునిస్వామి, వీ సుదాకర్, రవిదేవా, టీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల అందజేత

పెనుగొండ: అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పెనుగొండ ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి అన్నారు. బుధవారం పెనుగొండలో ఫించన్ల పంపిణీ చేసారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఫించన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మద్దింశెట్టి లక్ష్మీ, పంచాయతీ సభ్యులు బళ్ల విజయలక్ష్మీ, పూతినీడి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు సంఘం ఎన్నిక

యలమంచిలి: మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా పాలా శారదా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా అడబాల కోదండరామయ్య, ఉపాధ్యక్షునిగా మాదాసు హరి ప్రసాద్, కార్యదర్శిగా తోటకూర పవన్‌కుమార్‌రాజు, కోశాధికారిగా పీతల రాజశేకర్, సహాయ కార్యదర్శులుగా తోలేటి పార్వతి, తెన్నేటి నాగలక్ష్మిలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, ఈఓపీఆర్డీ షేక్ అమీర్ షరీఫ్ తదితరులు అభినందించారు.

మార్టేరులో యూటీఎఫ్ ప్రాంతీయ సమావేశం

పెనుమంట్ర: విద్యావిధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఈపీ 2020 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల చాలా నష్టం జరుగుతుందని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి అన్నారు. యూటీ ఎఫ్ ప్రాంతీయ సమావేశం బుధవారం మార్టే రు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనిబాబు, జిల్లా కన్వీనర్ రామకృష్ణప్రసాద్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

విషప్రచారాలు తిప్పి కొడతాం

పెనుగొండ: రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విప్లవాత్మక పాలన సాగిస్తున్నా, ప్రతిపక్షాలు విషప్రచారాలు నిర్వహిస్తున్నాయని వీటిని తిప్పి కొడతామని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం ఆచంటలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విష ప్రచారాలను తిప్పి కొట్టడానికి మీ బిడ్డను ఆశీర్వదించండి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. వీటిని కరపత్రాలు ద్వారా వివరించనున్నట్లు తెలిపారు.

ముందు జాగ్రత్తే మేలు

- గ్రామాల్లో వాతావరణ ప్రభావంతో వైరల్ జ్వరాలు
- చిన్నారులలో ప్రబలుతున్న గవదబిళ్లలు, చికెన్‌పాక్స్

పెంటపాడు: వర్షాకాలం ప్రారంభంలో రోగాలు ప్రజలను చుట్టు ముట్టక ముందే జాగ్రత్త వహించడం ఎంతో మేలు. ప్రధానంగా వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా, అపరిశుభ్రమైన నీరు తాగడం, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలుతాయి. వాటితో పాటు, నేడు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వర్షాల కన్నా ఉక్కపోత అధికంగా ఉంది. ఉక్కపోత వల్ల చికున్‌పాక్స్, గవదబిళ్లల సమస్య కూడా చిన్నారుల్లో ఏర్పడుతోంది. వీటి బారిన పడిన వారికి జ్వరం, జలుబు, శరీరంపై పొక్కులు, గవద బిళ్ల వ్యాధికి దవడకు ఇరువైపులా బిళ్లలు వేయడం, తీవ్రమైన నొప్పి వంటి సమస్యలు తీవ్రంగా బాధిస్తాయి. అన్ని వయస్సుల వారికి అంటువ్యాధులు సోకినా, ప్రధానంగా చిన్నారులకు ఎక్కువ ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. అందుకే ముందు జాగ్రత్తలతోనే అంటువ్యాధుల బారిన పడకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు. నియోజకవర్గంలో పదేళ్ల లోపు చిన్నారులు ఎక్కువగానే ఉన్నారు. వారికి ఈ వ్యాధి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా వ్యాధి నిరోదక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ఆటలమ్మ, గవద బిళ్లలు సోకిన వారు తీవ్రమైన అసౌకర్యానికి గురౌతారు. ఆకలిలేకపోవడం, ఆహారం సరిగా తీసుకోలేక పోవడంతో తీవ్రంగా నీరసించి పోతారు. శరీరంపై నీటి పొక్కులు, జ్వరం వంటి లక్షణాలు కనిపించగానే ఆటలమ్మగా గుర్తించి వైద్యులను సంప్రదించాలి. వ్యాధి తీవ్రతను బట్టి వైద్యుల సూచన మేరకు యాంటి వైరల్ యాంటీ బయోటిక్ మందులు వాడాల్సి ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆటలమ్మ సోకిన వారిని మిగతా వారికి దూరంగా ఉంచాలి. వారికి తేలికగా జీర్ణమయ్యే ఆహారపదార్థాలే ఇవ్వడం మంచిది. గవదబిళ్లలు వచ్చిన వారికి గొంతు నొప్పి తీవ్రంగా ఉంటుంది. నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. తరచూ ద్రవప్రదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. చికెన్‌పాక్స్, గవదబిళ్లలు వచ్చిన వారి విషయంలో ప్రజలు అపోహలు మూడ నమ్మకాలతో వైద్య సహాయం తీసుకోకుండా నిర్లక్ష్యం



చేస్తుంటారు. అది మంచిదికాదని వైద్యులు చెబుతున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే మెదడు, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుందంటున్నారు. అసలు ఇలాంటి వ్యాధులు సోకకుండా ఉండేందుకు పిల్లలకు గోరువెచ్చని నీరు, శుభ్రమైన ఆహారం ఇవ్వడంతో పాటు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వైద్యులను సంప్రదించాలి



ఇలాంటి సమస్యలు ఏర్పడినప్పుడు సొంత వైద్యం చేసుకోకుండా తక్షణం డాక్టరును సంప్రదించాలి. ఆటలమ్మ, గవదబిళ్లల వ్యాధులపై నిర్లక్ష్యం తగదు. ప్రస్తుతం చిన్నపిల్లలు ఎక్కువగా ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు కనిపించగానే వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు మందులు వాడాలి.

– ఎస్వీ రమణ,
డాక్టర్ ముదునూరు పీహెచ్‌సీ

మూఢ నమ్మకాలొద్దు



వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మూఢ నమ్మకంతో వైద్యం అందించకపోతే ప్రమాదం ఎక్కువ. ద్రవపదార్థాలు తీసుకోవడం మంచిది. వ్యాధి తగ్గేవరకు వైద్యుల సూచనలు పాటించాలి.

– తోట రాజేష్,
డాక్టర్ పీహెచ్‌సీ పెంటపాడు

కక్షిదారులకు ఐలు సభ్యులు న్యాయసేవలు అందించాలి

తణుకు అర్బన్: కోర్టుకు వచ్చే కక్షిదారులకు న్యాయ సేవ అందచేసేందుకు ఐలు సభ్యులు కృషి చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పుట్టా వేణుగోపాల చౌదరి అన్నారు. తణుకు బార్ అసోసియేషన్ భవనంలో బుధవారం నిర్వహించిన ఐలు మహాసభలో ఆయన మాట్లాడారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కక్షిదార్ల ప్రయోజనాల కోసం ఐలు అలుపెరుగని పోరాటాలు చేసినట్లు చెప్పారు. న్యాయవాదులు తమ వృత్తి రక్షణ కోసం మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదుల సలహాలు పాటిస్తూ వృత్తిలో నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కె.సత్యానారాయణమూర్తి, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, చింతపల్లి నాగేశ్వరరావు, కె.గిరిజ, ఎన్.సోమేశ్వరరావు, డి.అప్పారావు, కె.పురుషోత్తం, బీవీవీ విక్టర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు ఐలు నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.సత్యనారాయణాచార్యులు, అధ్యక్షుడిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా కేఎల్ సత్యవతి, కార్యదర్శిగా ఎన్.సోమేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా చింతపల్లి నాగేశ్వరరావులను ప్రకటించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణాష్టమి పురస్కరించుకొని బైరాగిమఠంలో గోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



పెంటపాడు:కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని బంగారుగూడెం గ్రామ రామాలయం వద్ద బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీటీసీ బుర్ల కట్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రు శ్రీనుబాబు, విశాల్ యువసేన నాయకుడు ఏసు టోని తదితరులు పాల్గొన్నారు.

బైరాగిమఠంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పెంటపాడు: కృష్ణాష్టమి పురస్కరించుకొని మండలంలో పలు ఆలయాలలో వేడుకలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రసిద్ధి చెందిన బైరాగిమఠం వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. సుప్రబాత సేవ, గోపూజ, నిత్యపూజలు, దీపహారతి, తదితర కార్యక్రమాలు ఆలయ ఫిట్ పర్సన్ రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల దర్శనాల అనంతరం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు ప్రత్యేక కోలాటం చేశారు. ఆలయ అర్చకులు త్రిలోచనదాస్, పూర్ణచంద్ర త్రిపాఠిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అదేవిధంగా పలు గ్రామాల్లో కృష్ణాష్టమి పురస్కరించుకొని ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు.

అలంపురంలో 65 వార్షిక ఉత్సవాలు

మండలంలోని అలంపురం పెనుమర్తి భూలోకరాయుడు వీధిలో పురాతన కృష్ణమందిరంలో 65వ వార్షిక శ్రీకృష్ణజయంతి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం మురళీకృష్ణ మహిళాభక్త సమాజం ఆధ్వర్యంలో గీతాపారాయణం, 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారిని పూలరథంపై తీన్‌మార్‌డప్పులతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. మరో నాలుగురోజుల పాటు స్వామివారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకలు

పెంటపాడు: అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్లో కృష్ణాష్టమి పురస్కరించుకొని బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణుడి జననం గురించి ఉపాధ్యాయులు వివరించగా చిన్నారులు బృందావన నాటికను ప్రదర్శించారు. చిన్నారులు, కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు. టీబీఆర్ సంస్థల అధినేత టి. భోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

కలశాలతో మట్టి సేకరణ

తాడేపల్లిగూడెం: అమరవీరుల జ్ఞాపకార్థం దిల్లీలో ఉద్యానవనం ఏర్పాటుకు కేంద్రం సన్నాహాలు చేస్తుందని, ఇందు కోసం ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథరాజు అన్నారు. పట్టణంలో నాదేశం–నామట్టి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజపా శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కళశాలతో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు పాకా వెంకటసత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఈతకోట తాతాజీ, సుభాష్‌రాజు, కోట రాంబాబు, అడపా రమేష్, చిట్యాల రాంబాబు,ఐనంపూడి శ్రీదేవి ,నరిశే సోమేశ్వరరావు, కొండపల్లి నగేష్, ఐనం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం పట్టణంలో పర్యటిస్తున్న భాజపా నాయకులు

శేషబాబుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఆకివీడు: అందరివాడు, సౌమ్యుడు, ఆధ్యాత్మిక భావాలతో ముందుకు వెళ్లుతున్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు టీటీడీ బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల స్థానిక నగర పంచాయతీ కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, వైసీపీ నాయకులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన స్వగ్రామం పాలకొల్లు వచ్చిన సందర్భంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శేషుబాబును ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి గుర్తించి పదవి ఇవ్వడం హర్షదాయకమని కౌన్సిలర్ రవి పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు వెలగన శ్రీనివాస్, గౌడ సంఘ నాయకులు ఉన్నారు.



టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబుకు శుభాకాంక్షలు తెలిపిన స్థానిక వైసీపీ నాయకులు

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పాలకొల్లు అర్బన్: పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మునిసిపల్ సాధారణ నిధులు రూ.11.55లక్షలతో పట్టణంలోని 28వ వార్డులో నిర్మిస్తున్న డ్రెయిన్ పనులను బుధవారం గుడాల గోపి పరిశీలించారు. మునిసిపల్ సాధారణ నిధులతో డ్రెయిన్‌లు, రోడ్లు, పైపులైన్ విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. పట్టణంలో ప్రజల పన్నులతో నిర్మించే నిర్మాణాలు, కట్టడాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. పట్టణంలో మురుగు డ్రెయిన్‌ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని గుర్తించానన్నారు. దశలవారీగా ప్రాధాన్యతా క్రమంలో పనులన్నీ పూర్తి చేస్తామని ఇచ్చారు. ఆయన వెంట దెందులూరు పార్టీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ నాయకులు చినిమిల్లి గణపతిరావు, బొక్కా సురేష్, శంకరాపు శ్రీనివాస్, రేలంగి శ్రీనివాస్, పాలపర్తి కృపనాథ్, పెచ్చెట్టి కృష్ణాజీ, ఇజ్జాడ చినబాబు, యలకల రంగ తదితరులు పాల్గొన్నారు.



28వ వార్డులో నిర్మిస్తున్న డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి

పాలకొల్లు అర్బన్: ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని ఎర్రవంతెన వద్ద గల శ్రీ కృష్ణాలయాన్ని శ్రీకృష్ణాష్టమి సందర్భంగా బుధవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) దర్శించుకుని గోత్రనామాలతో పూజలు చేయించుకున్నారు. ఆలయ అర్చస్వామి గోపిని స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఉత్సవాలు నిర్వహించడం వలన యువత మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మన్నె శ్రీనివాస్, యియ్యపు భాస్కరరావు, ముగడ శ్రీనివాస్, పరశురామ్ పాల్గొన్నారు.

కాటన్ పార్కులో పనుల పరిశీలన

నరసాపురం రూరల్: పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రసాదరాజు పేర్కొన్నారు. 29వ వార్డులో రూ.34 లక్షల నిధులతో అభివృద్ధి చేసిన కాటన్ పార్కు ఫుట్‌పాత్ బ్రిడ్జిని చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలువపై నిర్మించిన ఫుట్‌పాత్ నిర్మాణ పనుల నాణ్యతను గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాటన్ పార్కును, బస్టాండ్‌ను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న ఫుట్‌పాత్ వంతెన మూలంగా బస్టాండ్ వైపు నుంచి కూడా పార్కులోకి వచ్చేందుకు మార్గం సుగమమైందన్నారు. అనంతరం పార్కును సందర్శించిన ఎమ్మెల్యే ప్రసాదరాజు పార్కుకు వచ్చే సందర్శకులు పెరుగుతున్నందున వారికి ఆహ్లాదకరంగా అనువైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు సూచించారు. పార్కులో పచ్చదనం పరిశుభ్రత ఉట్టి పడేలా అందంగా సుందరంగా పార్కును అభివృద్ధి చేయాలన్నారు. ఇప్పటికే నరసాపురం మున్సిపల్ కార్యాలయంతో పాటు పలు చోట్ల పార్కులు అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

దేవుని వాక్యాన్ని పాటించాలి

ఆకివీడు: దేవుని వాక్యాన్ని వినడమే కాదు, పాటించాలని, తోటివారితో ప్రేమగా మసులు కోవాలని కథోలిక్ సంఘం ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు పిలుపునిచ్చారు. స్థానిక మాదివాడలోని పరిశుద్ధ మేరీ మాత దేవాలయం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరావు మాట్లాడుతూ పోప్ ఆదేశానుగుణంగా మనమంతా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. సమానత్వాన్ని చాటుకుంటూ, సహచరులతో అన్యోన్యంగా మెలగాలన్నారు. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేసిన మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ పుప్పాల పండుతో పాటు ఇతర దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాత అంబటి రమేష్, పిల్లా బాబును బిషప్ జయరావు సత్కరించారు. సంఘ పెద్దలు అలుగు జోసఫ్, బుంగా రాజేష్, తెనాలి నాని, ఈలి లాజర్, కటికతల మరియదాసు, దోమవరపు రాజేష్, పాగొల్లు బాబి, మద్దాల విజయ్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.



స్థానిక మాదివాడలోని ఆర్సీఎం చర్చిని ప్రారంభిస్తున్న బిషప్ పొలిమేర జయరావు

కొద్దిపాటి వర్షానికే అధ్వానంగా జాతీయ రహదారి

ఆకివీడు: కొద్దిపాటి వర్షానికే జాతీయ రహదారి అధ్వానంగా మారుతోంది. స్థానిక ఉప్పుటేరు వంతెన వద్ద నుంచి భీమవరం వరకూ రహదారిపై పలు చోట్ల వర్షం నీరు నిలిచిపోవడంతో గోతులు పడ్డాయి. వర్షం నీరు నిలిచిన ప్రాంతం మీదుగా వాహనాల రాకపోకలతో భారీ గుంతలుగా మారుతున్నాయి. గోతులు ఏర్ప డిన ప్రాంతాల్లో బురదమయంగా మారడంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల మరమ్మతులు చేపట్టిన ప్రాంతాలు మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. జాతీయ రహదారి మరమ్మతు పనులను ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారిపై నిలిచిన వర్షం నీటి పారుదలకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్, ఎస్‌బీఐ, అజ్జమూరు గరువు, చెరుకువాడ, ఉండి, మహాదేవపట్నం, పెదమిరం ప్రాంతాల్లో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు కిందికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అజ్జమూరు గరువు ప్రాంతంలో రహదారిపై వర్షం నీరు

మరింత సులభంగా శ్రీవారి దర్శనం

టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: భక్తులకు కలియగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం సులభతరం చేయడానికి పాలకమండలి కృషి చేస్తోందని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు వెల్లడించారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో బుధవారం రాత్రి టీటీడీ బోర్డు మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేసి పాలకొల్లు విచ్చేసిన మేకా శేషుబాబును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు స్వామి వారి దర్శనంలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో విద్య, వైద్య సేవలందించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఏరియాల్లో రామాలయాలు నిర్మిస్తామన్నారు. అలాగే టీటీడీ కల్యాణమండపాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

వైఎస్సార్ సీపీని పాలకొల్లులో గెలిపిస్తాం

ఆధ్యాత్మిక సేవలతో పాటు వైఎస్సార్ సీపీని పాలకొల్లులో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచంలో అరుదైన దేవాలయాల్లో రెండవదిగా గుర్తింపు పొందిన శ్రీవేంకటేశ్వరస్వామికి సేవ చేసే అదృష్టం శేషుబాబుకి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. చింతలపూడి పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన శేషుబాబుకి శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు లభించాయన్నారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తాను టీటీడీ బోర్డు మెంబర్ పదవి ఆశించానని, అయితే చంద్రబాబునాయుడు తనకు ఆ పదవి ఇవ్వలేదన్నారు. కష్టించి పని చేసే వారిని సీఎం జగన్‌మోహన్ రెడ్డి గుర్తిస్తారనడానికి శేషుబాబే ఉదాహరణ అన్నారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పాల్గొని శేషుబాబుని శాలువాతో సత్కరించి అభినందించారు. జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, ఎంపీపీ రావూరి వెంకటరమణ (బుజ్జి), ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, గవర, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, మాజీ జడ్పీటీసీ గుబ్బల రామకృష్ణ, మేకా కోటేశ్వరరావు, పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం మైఖేల్‌రాజు, మద్దా చంద్రకళ, పార్టీ నాయకులు గొర్ల శ్రీనివాస్, ఎంఎస్ వాసు, కోరాడ శ్రీనివాసు, కావలి శ్రీనివాసు, నంబూరు పవన్, జోగి వెంకటేశ్వరరావు, యూత్ నాయకులు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఉచ్చుల స్టాలిన్, ఓదూరి భాస్కరరావు, పార్శి వెంకటరత్నం తదితరులు శేషుబాబు–శశికళ దంపతులను సత్కరించారు.



పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు–శశికళ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

భారీ ర్యాలీ

ముందుగా పూలపల్లి వైఎస్సార్ జంక్షన్ నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రైల్వేగేటు సెంటర్‌లో కావలి శ్రీనివాసరావు, దేశాలమ్మ గుడి, లాకుల సెంటర్‌లో చందక సత్తిబాబు, శీలం సూరిబాబు, మానుకొండ శ్రీనుబాబు ఆధ్వర్యంలో గజమాలలతో సత్కరించారు.

ఉపాధ్యాయుడు పెద్దిరాజుకు సత్కారం

పోడూరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వేడంగి ప్రాథమిక పాఠశాలలో కొట్టి సూర్యనారాయణ, వెంకట నర్సమ్మ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్‌ఎం గెద్దాడ పెద్దిరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కలిదిండి వెంకటపతి వర్మ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను వివరించారు. దాతలు గరిమెళ్ల పద్మనాభశాస్త్రి, రాధాకృష్ణ సోదరులు పాఠశాల భోజనశాల కోసం రూ.10వేల విరాళాన్ని అందజేశారు. యర్రంశెట్టి పద్మారావు, బొలిశెట్టి మంగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇరువురికి బెస్ట్ అంగన్‌వాడీ టీచర్స్ అవార్డులు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లకు బెస్ట్ టీచర్లగా అవార్డులు అందుకున్నారని సీడీపీఓ సీహెచ్ ఇందిర బుధవారం విలేకరులకు తెలిపారు. పూలపల్లి అంగన్‌వాడీ టీచర్ గొల్ల రజని, దొడ్డిపట్ల అంగన్‌వాడీ టీచర్ ముచ్చర్ల సునీత మంగళవారం భీమవరం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారని వివరించారు. అవార్డుగ్రహీతలకు ప్రాజెక్టు పరిధిలోని పలువురు టీచర్లు అభినందనలు తెలిపారు.